మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

బాల సదనాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

బాల సదనంలో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నారాయణపేట టౌన్, జులై 1 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్‌లో గల బాల సదనాన్ని మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. సదనంలో మొత్తం ఎంత మంది చిన్నారులు ఉన్నారని అక్కడి సిబ్బందిని ఆమె అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల స్టడీ అవర్‌ను పర్యవేక్షించారు. ఎవరెవరు ఏఏ తరగతిలో చదువుతున్నారని చిన్నారులను అడిగి, వారి బోధనా పటిమను పరిశీలించారు. ఓ చిన్నారి వేసిన యోగాసనాలను ఆమె అభినందించారు. అందరూ బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే సదనంలోని వంట గదిని పరిశీలించిన కలెక్టర్ మెను ప్రకారం భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల సంరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. సదనంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు.

మాగనూర్ గ్రామాన్ని ఎడారిగా మార్చకండి

ఇసుకను తరలించొద్దంటూ ఆర్డీవోకు గ్రామస్తుల విజ్ఞప్తి

గ్రామస్తుల అభిప్రాయాలను పట్టించుకోని అధికారులు

ఖచ్చితంగా ఇసుకను తరలిస్తామని మొండిపట్టు

బ్రిడ్జి దగ్గర వాగును పరిశీలిస్తున్న ఆర్డీఓ

మాగనూర్, జూలై 1 ప్రభాతవార్త: మాగనూర్ గ్రామానికి నీటి ప్రధాత అయిన మాగనూర్ గ్రామ పెద్దవాగు బ్రిడ్జి నుండి ఇసుకను తరలించొద్దంటూ మంగళవారం మాగనూర్ గ్రామ ప్రజలు ఆర్డీవో రాంచందర్‌ను కోరారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పనులకు అవసరమైన ఇసుకను తరలించేందుకు మండల కేంద్రంలోని బ్రిడ్జి దగ్గర వాగును పరిశీలించారు. గ్రామ ప్రజలు రైతులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని, గ్రామానికి సరఫరా అయ్యే తాగునీరు, పంటలకు అవసరమైన సాగునీరు వాగు నుండి లభిస్తున్నాయని, ఇసుకను తరలించి మాగనూర్ గ్రామాన్ని ఎడారిగా మార్చకండని గ్రామస్తులు అధికారులను కోరారు. ప్రభుత్వ భూమిలో ఇసుక ఉంటే, ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిసి కూడా ఇసుకను ఎలా తరలిస్తారని మండిపడ్డారు. ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా – మిగతా4లో..

బీజేపీ జాతీయ కమిటీలో ఇద్దరికి చాన్స్

- నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపీ డీకే అరుణ, పద్మజారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 1, ప్రభాతవార్త: బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా ఉమ్మడి పాలమూరు నుంచి ఇద్దరికీ అవకాశం దక్కింది. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా పార్టీ జాతీయ కౌన్సిల్ నూతన కార్యవర్గం ప్రకటించింది. ఈమేరకు హైదరాబాద్‌లోని మన్నెగూడలో జరిగిన బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో పేర్లను ఖరారు చేశారు. పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎంపీ డీకే అరుణతో పాటు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పద్మజారెడ్డికి అవకాశం దక్కింది. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇప్పుడు – మిగతా4లో..

మన్నె గూడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలకు హాజరైన ఎంపీ డీకే అరుణ, పద్మజారెడ్డి

రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా డి.మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్, జూలై1, ప్రభాతవార్త: స్పెషల్ కలెక్టర్(భూ సేకరణ)గా పని చేస్తున్న డి.మధుసూదన్ నాయక్ అదనపు కలెక్టర్ రెవెన్యూ(ఎఫ్ఎసీ)గా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.జూన్ 30 న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్. మోహన్ రావు పదవీ విరమణ పొందారు. అదే విధంగా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా డి.సెక్షన్ సూపరింటెండెంట్ జె.సువర్ణ రాజ్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు..పరిపాలన అధికారి శంకర్ జూన్ 30పదవీ విరమణ పొందారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే కలెక్టర్ కార్యాల యం సెక్షన్ సూపరింటెండెంట్ లు,సిబ్బందితో సమావేశం నిర్వహించి పెండింగ్ ఫైళ్ల వివరాలను విభాగాల వారీగా సమీక్షించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న డి.మధుసూదన్ నాయక్

ఇండ్ల నిర్మాణంలో ఇబ్బందులున్నాయా..?

- నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి
- మహ్మదాబాద్ మండలం చిన్నాయిపల్లిలో ఇండ్ల నిర్మాణాలను తనిఖీ

ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌గర్ బ్యూరో, జూలై 1, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారులు ఇండ్లు త్వరగా నిర్మాణం చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం మహమ్మదాబాద్ మండలం చిన్నాయిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 140 ఇండ్లు మంజూరు కాగా, 96 మార్కౌట్ చేసినట్లు, 43 ఇండ్లు బేస్మెంట్ వరకు,20 ఇండ్లు గోడల వరకు, 8 ఇండ్లు స్లాబ్ వరకు పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు ఇందిరమ్మ గృహ నిర్మాణం చేసుకున్న లబ్ధిదారురాలు లక్ష్మీతో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మించారు అని కలెక్టర్ అడిగారు.400 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్ధిదారురాలు తెలిపారు.ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా? అని అడుగగా ఇప్పటివరకు నాలుగు లక్షల వచ్చాయని ఆమె కలెక్టర్ కు తెలిపారు. ఇల్లు మొత్తం పూర్తి అయిన తర్వాత ఇంకో రూ.లక్ష వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని కలెక్టర్ అడుగగా. రూ.8 లక్షలు అవుతుందని లక్ష్మీ తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన లబ్ధిదారులు తొందరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ అన్నారుఇంటి నిర్మాణంను అనుసరించి దశల వారీగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది అని లబ్ధిదారులకు తెలిపారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఆన్లైన్ అప్‌లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణానికి బిల్లుల చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్ ప్రకారం యూనిట్ కాస్ట్ లో గృహ నిర్మాణ శాఖ అధికారులు సూచించిన విధంగా ఇండ్లు నిర్మించుకోవాలని,ఎక్కువ ఖర్చుచేసి అప్పుల పాలు కావద్దని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు .ఇసుక సరఫరా గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక త్వరగా సరఫరా చేయాలని లబ్ధిదారులు కలెక్టర్‌ను కోరారు. ఇసుక సరఫరాకు ట్రాక్టర్ కిరాయి, లేబర్ చార్జిలు తగ్గించుకోవాలని యజమానులకు సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు కావలసిన ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని సూచించారు ఇండ్లు మంజూరు చేసిన లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ కమిటీ లు అవగాహన కలిగించాలని అన్నారు. తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చెదరి కార్యాలయంలో వచ్చిన ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం లోభూ సమస్యలు,ఆదాయ, కుల ధృవీకరణ,ఇతరత్రా సమస్యలపై కార్యాలయంలో ఇచ్చిన దరఖాస్తులు అధికారులు పరిశీలించి పరిష్కారం చేస్తారని,కార్యాలయం చుట్టూ తిరగవలసిన అవసరం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,తహశీల్దార్ విద్యా సాగర్ రెడ్డి,ఎం.పి.డి. ఓ నరేందర్ రెడ్డి,మండల,గ్రామ అధికారులు ఉన్నారు.

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ

నదీ తీర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు

తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష

నారాయణపేట ప్రతినిధి, జులై 1 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీసీ హాల్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో వరదల ప్రవాహం, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, కొత్త రేషన్ కార్డుల జారీపై సమీక్ష జరిపారు. ప్రస్తుతం సీజన్ లో వరదల ప్రవాహ సమాచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వరద నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కృష్ణానదీ తీర ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల గురించి మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్లకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. జిల్లాలోని నదుల ప్రవాహం మొదటి దశ ఎంత, ప్రమాద స్థాయి ఎంత అనే పూర్తి వివరాలను ఆయా మండలాల తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం మూడో దశ భూసేకరణ పనులు ఎంత వరకు వచ్చాయని, ఇంకా ఎన్ని ఎకరాల భూ సేకరణ చేపట్టాల్సి ఉందని అడిగారు. అధికారులు సమన్వయంతో భూ సేకరణను పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని తహసిల్దార్లకు ఆమె సూచించారు. ఈ సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో రామ చందర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

తహసీల్దార్లతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

గణితంలో మెరుగైన మార్కులు సాధించాలి : కేజీబీవీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జులై 1 ప్రభాతవార్త : ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వారికి భోజనాన్ని వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వంటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే వడ్డించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆహారాన్ని వడ్డించే ముందు సూపర్వైజర్లు రుచి చూడాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేయకపోతే స్టాక్‌ను అనుమతించవద్దని అన్నారు. అదేవిధంగా, పాఠశాలకు సంబంధించి గతేడాది పదో తరగతి, ఇంటర్ విద్యార్థుల ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి. విద్యార్థులు బట్టీ విధానంలో కాకుండా ఫార్ములాలను అనుసరించి పాఠ్యాంశాలను నేర్చుకోవాలని తెలిపారు. అలా చేయడం ద్వారానే గణితంలో మెరుగైన మార్కులను సాధించగలమని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణిత శాస్త్రానికి సంబంధించి కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థుల ద్వారా సమాధానాలను రాబట్టారు. పాఠశాలలో నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను ప్రశ్నించిన కలెక్టర్, స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థులు కూడా చెక్ చేయాలన్నారు. అనంతరం హరిజనవాడ ప్రభుత్వ పాఠశాల సందర్శన చేసిన జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికను ఆయన తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరూ సరైన సమయానికి వస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థుల మార్కులను పరిశీలించిన కలెక్టర్, వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిసిడివో శుభలక్ష్మి, హౌసింగ్ డిఈ విఠోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

కేజీబీవీ పాఠశాలలోని వంటగదిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రకృతి విపత్తులు సంభవించకుండా

ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల టౌన్ , జూలై 1, ప్రభాతవార్త: జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినపుడు వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు, అన్ని శాఖలు సమన్వయంతో ముందుస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు విపత్తు నిర్వహణ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తులు సంభ వించిన తరువాత స్పందించేది కాకుండా, ముందుగానే జాగ్రత్త చర్య లు తీసుకోవాలన్నారు. గద్వాల్ జిల్లా రెండు నదులైన కృష్ణా,తుంగభద్ర నదులకు మధ్యలో ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత పది సంవత్సరాలలో ఎలాంటి విపత్తులు సంభవించి నప్పటికీని, 2009లో వరదలు వచ్చినప్పుడు పంట నష్టం జరిగింది తప్ప ఇతర సమస్యలు తలెత్తలేదని గుర్తు చేశారు. ఈసారి జిల్లాలో ముందస్తుగా జూన్ మాసం నుండి వర్షాలు కురుస్తున్నం దున అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విపత్తులు రాకముందే ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా స్థాయి మాదిరిగా అన్ని మండలు, గ్రామ స్థాయిలో కమిటీలను తహసిల్దార్ అధ్యక్షతన ఏర్పాట్లు చేసుకొని సమావేశాలను నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ను విపత్తుల జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్టు తెలిపారు. తహసీల్దార్లు మండల స్థాయిలో సమావేశాలు –మిగతా4లో..

జూరాలకు 87వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు

- 9గేట్ల ద్వారా దిగువకు నీటివిడుదల

మహబూబ్‌గర్ బ్యూరో, జూలై 1, ప్రభాతవార్త: జూరాల డ్యాంకు వరద క్రమంగా స్థిరంగా కొనసాగుతున్నది. మంగళవారం 9గేట్ల ద్వారా దిగువన శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల చేశారు. జూరాలకు 87,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదు అయింది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 7.590 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 30,772 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 60,075 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. అదేవిధంగా కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడవ కాలువకు 150 క్యూసెక్కులు, కుడి కాలువకు 290 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 92,985 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

పట్టించుకోని సంబంధిత అధికారులు

ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడి, భవనాలకు దొరకని భూమి

చెట్ల కిందనే విద్యార్థుల చదువులు

70 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా..?

మాగనూర్, జూలై 1 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా, మాగనూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 70 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. సర్వే నెంబర్ 246లో 220ఎకరాల 17 గుంటల ప్రభుత్వ భూమి ఉంది.ఇందులో 60 మంది లబ్ధిదారులకు గత ప్రభుత్వాలు 102 ఎకరాలు అసైన్మెంట్ ద్వారా పంపిణీ చేసినట్లు ప్రజలు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ రికార్డుల ప్రకారంగా 109 ఎకరాల 12 గంటలు ప్రభుత్వ భూమి చూపిస్తుంది. ఇందులో చెరువు అలుగు పారుతుంది. కనుక దాదాపుగా 40 ఎకరాలు తీసివేసిన ఇంకా 70 ఎకరాల ప్రభుత్వ భూమి కచ్చితంగా మిగులుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ భూమి ఉండడం విశేషం.ఇంత భూమి ఉన్న గ్రామంలో ప్రభుత్వ అవసరాలకు,ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి భవనాల కోసం భూమి కేటాయించకపోవడం బాధాకరమని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వ భూమిని సర్వే చేసి, ప్రభుత్వ భూమిని గుర్తించి గ్రామంలో ప్రభుత్వ అవసరాలకు కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి

క్రీడ ప్రాంగణానికి స్థలం లేక రైతు వేదిక ప్రాంగణంలో బోర్డు పాతిన దృశ్యం

చెట్ల కిందనే చదువులు...

కొత్తపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగుతుంది. ఇందులో 276 మంది విద్యార్థులు చదువుతున్నారు. కనీసం తరగతికి ఒక గది అయినా ఏడు గదులుండాలి. కానీ అక్కడ నాలుగు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. ఒక గది స్టాప్ అండ్ స్టోర్ కోసం వాడుతున్నారు. ఏడు తరగతులు మూడు గదులతోనే విద్యాభ్యాసం కొనసాగుతుంది.అదనపు తరగతి గదులు నిర్మించాలన్న అక్కడ స్థలం లేదు. ప్రైవేటు పట్టా ల్యాండ్‌లో ప్రభుత్వ పాఠశాల ఉండడం విశేషం. నాటి నుండి నేటి వరకు కూడా ఈ పాఠశాల దుస్థితి ఇలానే కొనసాగుతుంది. సరిపడ తరగతి గదులు లేక చెట్ల కిందనే విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి.

క్రీడా ప్రాంగణం బోర్డుకే పరిమితం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణం కొత్తపల్లి గ్రామంలో బోర్డుకు మాత్రమే పరిమితమైంది. రైతు వేదిక ప్రాంగణంలో క్రీడ మైదానం అని బోర్డు పెట్టి అధికారులు చేతులు దులుపుకున్నారు. అయితే అక్కడ క్రీడ ప్రాంగణానికి సంబంధించి స్థలం కేటాయించలేదు. మాగనూర్ మండలంలో కొత్తపల్లి గ్రామ యువత క్రీడల్లో మక్తల్ నియోజకవర్గంలో మొదటి స్థానంలో ఉండడం విశేషం. స్థలాని కేటాయించి క్రీడ మైదానం ఏర్పాటు చేస్తే క్రీడ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని క్రీడాకారులు అధికారులను కోరుతున్నారు.

పాఠశాలకు స్థలం కేటాయించండి...

కొత్తపల్లి పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తరగతులకు సరి పడా గదులు లేకపోవడంతో చెట్ల కిందనే విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి. ఆడుకునేందుకు స్థలం లేదు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు సరిపడా ప్రభుత్వ భూమిని కేటాయించాలి. ***అశోక్, కొత్తపల్లి గ్రామ యువకుడు***

ప్రభుత్వ భూమి సర్వే చేయండి...

246 సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం ప్రభుత్వ భూమిని సర్వే చేయాలి. గత ప్రభుత్వాలు కొంత భూమిని పంపిణీ చేశాయి. ఇంకా మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు గుర్తించాలి. రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదు. ఉన్నత అధికారులు స్పందించి సర్వే చేయించాలి.

తిమ్మప్ప,కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్

మక్తల్ టౌన్‌లో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం

మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, జూలై 1 ప్రభాతవార్త: మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో పాడి, పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా, యువ జన శాఖామంత్రి డా. వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సోమవారం పెద్ద ఎత్తున ప్రారంభమైనట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏ రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మక్తల్ మున్సిపాలిటీకి 291 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. సోమవారం వరకు దాదాపుగా అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గుపోసుకుని సంబంధిత అధికారులు ఆయా అవార్డుల నాయకుల సమక్షంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా తమకు ఎలాంటి ఇంటికి సంబంధించి లబ్ధి చేకూరలేదని. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని. తిరిగి తాజాగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పశుసంవర్ధక పాడి క్రీడా యోజన శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినందుకు జీవితాంతం తామ రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏ రవికుమార్, ఆయా అవార్డుల నేతలు లబ్ధిదారులు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల సర్వే

ఆత్మకూర్ జూలై 1, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా తదితరులు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇంటింటి సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేసినటువంటి ప్రొసీడింగ్ ద్వారా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను చేపట్టాలని ప్రభుత్వా నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించబడతాయని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు సంబంధించి ఎవరూ కూడా పైరవీ కారులను అసహ్యించవద్దని ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం నేరుగా ఆన్లైన్ ద్వారా బిల్లులు చెల్లిస్తుందని ఆయన సూచించారు పట్టణంలోని ఎనిమిదవ వార్డులో మంగళవారం రోజు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారుల సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామోదర్ నాగేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైద్యులను సన్మానించిన టిఆర్ఎస్ నేతలు

వైద్యులను సన్మానిస్తున్న టిఆర్ఎస్ నేతలు

ఆత్మకూర్ జూలై 1, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నటువంటి ప్రభుత్వ వైద్యులను మంగళవారం రోజు డాక్టర్స్ డే సందర్భంగా ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా భావించి ప్రజలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్న వైద్యులను సన్మానించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన సూచించారు ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తించి వైద్యులకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రియాజ్ అలీ శేఖర్ జానకి రాములు సోంబాబు తదితరులు.

అంగవైకల్యం గల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి : డీఈఓ

విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శిస్తున్న జిల్లా విద్యాధికారి

దేవరకద్ర,జులై 1 ప్రభాతవార్త: అంగవైకల్యం గల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం దేవరకద్ర మండలంలోని విలీన విద్య వనరుల కేంద్రాన్ని (భవిత కేంద్రాన్ని) సందర్శించిన జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల బాల బాలికలకు ఫిజియోథెరపీ స్పీచ్ థెరఫీ వంటి వాటిలో శిక్షణ అందించి ఇతర పిల్లలతో సమానంగా విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిజియోథెరపీ, స్పీచ్ తెరఫీకి సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం అందించిన మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.బలరాం, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సిపిఎంఓ బైకాని బాలు యాదవ్, కోయిల్ సాగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమేష్, ఐఆర్పి టీచర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సేవలు మరువలేనివి

డాక్టర్స్ డే కార్యక్రమంలో డా.శ్రవణ్

డాక్టర్స్‌డే కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

నవాబ్‌పేట, జులై 1 ప్రభాతవార్త : ప్రజల పట్ల వైద్యుల సేవలు మరువలేనివని వెలకట్టలేనిదని ఉప్పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. శ్రవణ్ కుమార్ అన్నారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శి డా.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ డా. బిధాన్ చంద్ర రాయ్ ఒక గొప్ప ఫ్రీడమ్ ఫైటర్, వెస్ట్ బెంగాల్ డిప్యూటీ సీఎంగా ఉన్నటువంటి డా.రాయి జన్మదినం మరణించిన దినం కూడా జులై ఫస్ట్. ఆయన సాంఘికపరంగా సామాజికపరంగా, వైద్యపరంగా అందించిన సేవలకు గుర్తింపుగా ఈ జులై ఫస్ట్‌ను 1991 నుంచి జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలియజేశారు. రాములు ఎంపీహెచ్ఈఓ మాట్లాడుతూ వైద్యం అనేది వృత్తి కాదు మనుషులను బ్రతికించే శక్తి అని కొనియాడారు బాలమ్మ పిహెచ్ఎన్ మాట్లాడుతూ కోవిడ్ తర్వాత డాక్టర్ వృత్తి పట్ల ప్రజలకు అపారమైన నమ్మకం ఏర్పడిందని తెలియజేశారు. సూపర్‌వైజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ అంటే దేవుడు తర్వాత ప్రాణాలను రక్షించే దేవుడు అని అందుకే ప్రజలందరూ ఆరోగ్యపరంగా డాక్టర్లు తెలియపరిచే విషయాలను తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకుర్తి నుండి ఉల్లిగుండం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య

వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

దామరగిద్ద, జులై 1 ప్రభాతవార్త : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో లోకుర్తి నుండి ఉల్లిగుండం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని దామరగిద్ద ఎంపీడీవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడుతూ లోకుర్తి, నర్సాపూర్, అన్నా సాగర్, ఉల్లిగుండం నుండి ఉల్లిగుండం గేటు వరకు దాదాపు పది కిలోమీటర్లు వరకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా ఉంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై మోటార్ సైకిళ్లు, ఆటోలు, జీపులు ఆర్టీసీ బస్సులు తిరుగుతుంటాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడం వల్ల విద్యార్థులు వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే బీటీ రోడ్డును వేయలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగులప్ప, గోపాల్ శివకుమార్, మైపాల్, అనిల్ కుమార్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలలపై పర్యవేక్షణ లేని విద్యాధికారులు

వీపనగండ్ల జులై 1, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆలోచనతో ప్రభుత్వ పాఠశాలలో చదువులను పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సదుద్దేశంతో గత సంవత్సరం నూతన ఉపాధ్యాయులను నియమించడంతోపాటు పాతవారికి ప్రమోషన్లు ఇచ్చి ఆయా పాఠశాలలకు నియమించడం జరిగింది గడిచిన సంవత్సరం అలా గడిచిపోగా ఈ సంవత్సరం బడి ఈడు కలిగినటువంటి పిల్లలని బడిలో చేర్పిస్తూ ఉపాధ్యాయులు గ్రామ గ్రామాన వాడ వాడల తిరుగుతూ పాఠశాలల్లో బడి భేటీ పిల్లలని చేర్చుకోవడం జరిగింది. అయితే పాఠశాలలను పర్యవే క్షించాల్సినటువంటి విద్య అధికారులు ఇప్పటివరకు ఆయా పాఠశాలల తనిఖీలను చేయకపోవడం గమనాహరం ఇప్పటివరకు ఉపాధ్యాయులు ఏఏ గ్రామాలలో పనిచేసేటటువంటివారు ఎంతమంది పిల్లలని ఆయా పాఠశాలలో చేర్పించారు దానితోపాటు వారు ఆయా పాఠశాలలో చదువుతున్నారా మళ్లీ ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారా అనే విషయాన్ని అధికారులు పర్యవేక్షిస్తున్నారా అన్నది ఇక్కడ ప్రశ్నార్థకంగా మిగులుతున్నది ఆ వచ్చిన విద్యార్థులకు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులకు సంబంధించి సరిపోను ఉన్నారా లేకపోతే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎన్ని పీరియడ్స్ ను తీసుకొని బోధిస్తున్నారు అనేఅంశాన్ని పైజిల్లా అధికారులు పర్యవే క్షి స్తున్నారా అన్నది ఇక్కడ చూడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది దానితోపాటు విద్యార్థులకు పాఠ్యాంశాలు అందజేయగా ఆ పాఠ్యాంశాలు మండలానికి ఆయా పాఠశాలలకు ఎన్ని అందాయి అవి విద్యార్థుల దగ్గర ఉన్నాయా లేక ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పోయావా అని విద్యాధికారులు విచారణ చేయాల్సిన అవసరం ఉన్నది దీనితోపాటు పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు సరిపోను ఉపాధ్యాయులు ఉన్నారా లేక ఎక్కువ ఉన్నారా తక్కువ ఉన్నారా ఉంటే వారిని ఏ ఏ సబ్జెక్టుకు ఎక్కడెక్కడ సమకూర్చాలి అనే అంశాన్ని విద్యాధికారులు ప్రయత్నం చేస్తున్నారా అన్నది ఇక్కడ ఇన్ని ప్రశ్నలతో కూడుకున్న విద్యా వ్యవస్థకు జిల్లా అధికారులు జవాబు చెప్పవలసినటువంటి అవసరం ఉన్నది దానితోపాటు ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు సరిపోను సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉన్నారా అన్నది కూడా చూడాలి దీనితోపాటు పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం కూడుకొని ఉండగా దాన్ని పర్యవేక్షించాల్సినటువంటి ప్రధాన ఉపాధ్యాయులు వాటిని విస్మరిస్తున్నారు. ఈ విషయాన్ని కూడా పై అధికారులు గమనించవలసినటువంటి అంశం ఎంతైనా ఉన్నది పాఠాలు సరిగ్గా బోధిస్తున్నారా లేక టైం పాస్ కు పాఠశాలకు వచ్చి వెళుతున్నారా సమయపాలన సాయంత్రం ఉదయం పాటిస్తున్నారా అన్నది కూడా పర్యవేక్షించాల్సినటువంటి అవసరము జిల్లా విద్యాధికారులకు ఉన్నది వీటి అన్నిటిని క్రోడీకరించుకొని విద్యార్థి కార్లు పర్యవేక్షి ంచాలి అయితే ఇటీవల వీపనగండ్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి వనపర్తి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు రాష్ట్ర విద్య బోర్డు నుండి డిప్యూటేషన్ పై లెటర్ తీసుకొని వచ్చి వెళ్లడం జరిగింది అయితే వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రస్తుతము 800 మంది పైగా విద్యార్థులు ఉండగా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులకు 40 మంది ఉన్నారు అయితే ఇందులో 10 వ తరగతి ఐదు సెక్షన్లు 9వ తరగతి 5 సెక్షన్లు 8వ తరగతి ఐదు సెక్షన్లు 7 తరగతి 3 సెక్షన్లు ఆరవ తరగతి మూడు సెక్షన్లు ఉండగా అక్కడ ప్రస్తుతము 5 మంది ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులు ఉండగా అదనంగా ఇక్కడి నుండి వెళ్లిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులతో కలుపుకొని 6 మంది అక్కడ అవుతున్నారు అయితే ఐదు మంది సరిపోతారు అక్కడ ఉండేటటువంటి విద్యార్థులకు ఈయనతో అదనంగా అక్కడ ఉపాధ్యాయుడు ఉన్నట్లు తెలుస్తుంది దీనితోపాటు వీపనగండ్ల మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన సోషల్ సబ్జెక్టు టీచర్ పెరల్స్ వచ్చి అనారోగ్యానికి గురై ఆయన వనపర్తికి డిప్యూటేషన్ పై వెళ్ళాడు ఆయనతోపాటు జూనియర్ అసిస్టెంట్ కూడా ఇక్కడి నుండి డిప్యూటేషన్ పై వెళ్ళాడు కలవరల్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో లెక్కలు మాస్టర్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గత సంవత్సరం డిప్టేషన్ పై ట్రాన్స్ఫర్ అయి వెళ్లిపోవడం జరిగింది ఈ రకంగా మండలంలో నలుగురు ఉపాధ్యాయులు డిప్యూటేషన్లపై వెళ్లడం వల్ల ఇక్కడి పాఠశాలల్లో ఇంగ్లీషు మ్యాస్ సబ్జెక్టు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు దీన్ని పై అధికారులు గమనించకుండా ఉపాధ్యాయులకు డిప్టేషన్లు ఇవ్వడం వల్ల విద్యార్థుల చదువులు సాఫీగా చదివి ప్రభుత్వం చెప్తున్నట్లుగా వారు ఫలితాలను సాధించగలుగుతారా అన్నది ప్రశ్నార్థకంగా మిగులుతుంది వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఉన్న ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులకు ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఇదే గ్రామంలో ఉన్న బీసీ హాస్టల్ లో చేర్పించి బడికి పంపుతున్నారు ఉపాధ్యాయులు ఒకరి తర్వాత ఒకరు డిప్యూటేషన్ల పై బదిలీలు అయిన తర్వాత ఇక్కడ విద్యార్థులు పాఠశాలలో చేరుతారా అన్నది కూడా పై అధికారులు గమనించాలి ఏది ఏమైనా ఈ పాఠశాలల్లో డిప్యూటేషన్‌లపై పోయినటువంటి ఉపాధ్యాయులను తిరిగి వెంటనే నియమించాలని సోమవారం నాడు ప్రజావాణిలో కలెక్టర్ కు మెమరీనం అందించడం జరిగింది వెంటనే వారిని నియమించకపోతే విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళనలు చేసే అవకాశాలు ఉండడంవల్ల ఈ ఆందోళనలతో చదువులు పక్కదోవ పట్టే అవకాశం ఉంటది పై అధికారులు గమనించి వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయ డిప్టేషన్‌లతో చదువులు సాగేది ఎలా

ప్రజావాణిలో ఇంగ్లీషు ఉపాధ్యాయుడిని తిరిగి నియమించాలని ప్రజా సంఘాల నాయకులు

జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ (ఫైల్)

వనపర్తి క్రైమ్, జులై 1 ప్రభాతవార్త: శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 01072025 నుండి 31072025 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

ఆశలకు పని భారం తగ్గించాలి, పారితోషకం లేని పనులు చేయించకూడదు

డాక్టర్ కు మెమోరండం ఇస్తున్న ఆశ కార్యకర్తలు

వీపనగండ్ల.జూలై 1 ప్రభాతవార్త:ఆశాలకు పని భారం తగ్గిస్తూ పారితో షికం లేని పనులు చేయించకూడదు అని తెలంగాణ ఆశ వర్కర్స్ యూని యన్ సిఐటియు విపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్స్ పాల్గొంటున్నామని డాక్టర్ రాఫు వేంద్రకు సమ్మె నోటీసు మంగళవారం నాడుఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు లక్ష్మి దేవమ్మ, రేణకలు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయా లని, 29కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి .ఆశ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లకు స్థిర కనీస వేతనం నెలకు 26,000గా నిర్వహించాలని డిమాండ్ చేశారు. 45వ మరియు 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం ఆశావర్కర్లకు పెన్షన్ మరియు ఇతర సామాజిక భద్రత ప్రయోజనాలను కల్పించాలన్నారు.ఆశ వర్కర్లను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఆశావర్కర్లను ఎన్‌హెచ్ఎంని శాశ్వత ఆరోగ్య కార్యక్రమంగా నిర్ణయించాలన్నారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు , 20 రోజుల క్యాజువల్ సెలవులు, మరియు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ప్రకటించే వరకు పదవి విరమణ ఉండరాదు అన్నారు. అనేక డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తూ ఉన్నా మని ఈ సమ్మెలో కార్మికులు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, సమ్మె నోటీస్ ఇచ్చిన వారిలో తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం మండల నాయకురాలు లక్ష్మి, పార్వతి, వెంకటమ్మ వెంకటేశ్వరమ్మ, భాగ్యమ్మ, సునీత, శారద తదితరులు పాల్గొన్నారు

రక్షణ లేకుండా విద్యుత్ సిబ్బంది విధులు నిర్వహించవద్దు

మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఎస్ఈ పివి రమేష్

దేవరకద్ర, జులై 1 ప్రభాతవార్త: విద్యుత్ అధికారులు ఎలాంటి రక్షణ కవచం లేకుండా విధులు నిర్వహిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని మహబూబ్‌నగర్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్సీ పివి రమేష్ హెచ్చరించారు. మంగళవారం దేవరకద్ర మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, లైన్‌మెన్లు, ఆపరేటర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ అధికారి ఎస్సీ టీవీ రమేష్ మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది రక్షణ సామాగ్రి లేకుండా విధులు నిర్వహిస్తే శాఖా పరమైన చర్యలు ఉంటాయని విద్యుత్ శాఖ ఎస్సీ పివి రమేష్ హెచ్చరించారు. లైన్‌మెన్లు ఆపరేటర్లకు, క్యాపులు, బ్లౌజులు, కం బూట్లు, ఎర్త్ రాడ్లు, పంపిణీ చేశారు. దేశంలో రోడ్డు ప్రమాదాల తర్వాత అత్యధికంగా విద్యుత్‌తోనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందుకు విద్యుత్ శాఖా పరమైన సిబ్బంది నిర్లక్ష్యమే దీనికి కారణమని ఆయన అన్నారు. ఉపకేంద్రాల్లో పని చేసే ఆపరేటర్ల క్షేత్రస్థాయిలో ఉండే లైన్మెన్లు జూనియర్ లైన్మెన్లు విధిగా రక్షణ సామాగ్రి ధరించి విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం చేసిన వారిపై జరిమానాలు, శాఖ పరమైన చర్యలు విధిస్తామని హెచ్చరించారు. నగరం పట్టణంలో గ్రామాలలో విద్యుత్ తీగల ఆనుకొని భవన నిర్మాణాలు చేపట్టకుండా విద్యుత్ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు దృష్టిసారించాలన్నారు. స్టేట్ బ్యాంక్ లేకుండా ఎవరైనా నిర్మాణం చేపడితే వారికి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్ఈ పివి రమేష్, డిఈ లక్ష్మణ్, ఏడి సంతోష్, దేవరకద్ర, చిన్నచింతకుంట, విద్యుత్ ఏఈలు శ్రీకాంత్, సురేష్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో శ్రీమంతుడు డాక్టర్. మోడల బాలకృష్ణ

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న మోడల బాలకృష్ణ

మహబూబ్‌గర్ జూలై 1, ప్రభాతవార్త: మహబూబ్‌గర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన "మోడల బాలకృష్ణ (దేవరకద్ర బాలన్న)"కి డాక్టరేట్ గౌరవం. దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం, ఆరోగ్యం, గ్రామాల్లోని రోడ్ల మరమ్మత్తులు, వీధి విద్యుత్ దీపాలు, త్రాగునీరు లాంటి సమస్యలు తీరుస్తూ, చదువుకొని ఉపాధి లేని యువకులకు జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించడం, ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి పాలైన ఎంతోమందికి ఆస్పత్రి ఖర్చులకు ఆర్థిక సహాయలు చేస్తూ నియోజకవర్గ ప్రజలకు ఆపద్బాంధవుడిల ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, నిరుపేద పేదింటి అమ్మాయిల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు ఆర్థిక సాయం చేస్తూ, నియోజకవర్గ ప్రజలకు నిరంతరం ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన సమాజ సేవకుడికి గుర్తింపుగా "గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ" తరపున డాక్టర్ పట్టా లభించడం ఎంతో సంతోషాన్ని అదేవిధంగా నాపై మరింత బాధ్యతని పెంచిందని "దేవరకద్ర బాలన్న" పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని తెలియజేశారు. తమిళనాడు రాష్ట్రంలోనీ, చెన్నై సిటీలో మైల్పూర్ లో గల "భారతీయ విద్య భవన్" లో నిర్వహించిన జాతీయ డాక్టరేట్ అవార్డ్స్ కార్యక్రమంలో పట్టా ఇవ్వడం జరిగింది. అనంతరం "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" వైస్ ఛాన్సలర్ "డాక్టర్.వెంకటేష్" గారు మాట్లాడుతూ సామాజిక సేవను లక్ష్యంగా చేసుకొని తన సొంత డబ్బును వేచించి చేసినటువంటి సేవ కార్యక్రమాలు అభివృద్ధి పనులను అభినందిస్తూ దేవరకద్ర బాలన్న గారికి మా సేవా పయనానికి గౌరవం లభించే అద్భుతమైన ఘట్టానికి చేరుకున్నారన్నారు మరింత పెద్ద ఎత్తున సేవలు అందించాలంటూ అభినందనలు తెలియజేశారు డాక్టర్ దేవరకద్ర బాలన్న డాక్టర్ అవార్డు లభించడం పట్ల పలువురు ఆత్మీయులు అభిమానులు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ బృందం, ఫార్మర్ జడ్జ్, జ్యూడిషల్ జడ్జ్, ఫారెన్ డెలిగేట్స్, రిటైర్డ్ కలెక్టర్, రిటైర్డ్ ఎస్పి, నేషనల్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మెంబర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ మెంబర్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో నేడు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

భూత్పూర్,జూన్ 1,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణంలో బుధవారం ఉదయం పది గంటలకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక కేవీఎన్ ఫంక్షన్‌హాల్‌లో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ముఖ్యఅతిథిగా హాజరౌతారని ఆయన తెలిపారు.పట్టణ ప్రజలు,మహిళలు,ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కమిషనర్ నూరుల్ నజీబ్ కోరారు.

నూతన కమిషనర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

ఆత్మకూర్ జూలై 1, ప్రభాతవార్త: ప్రస్తుత వర్షాకాల సీజన్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ వెల్లడించారు ఈ మేరకు మంగళవారంరోజు ఆత్మకూరు పట్టణంలోని ఒకటోవార్డులో మున్సిపల్ కమిషనర్ సంబంధిత సిబ్బందితోకలిసి పర్యటించారు రానున్న వర్షాకాల సీజన్లో దోమల నివారణ మరియు మురుగు కాలువల పరిశుభ్రత వంటివిషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారుపట్టణంలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్నిఎరివేస్తూ నిలువ నీరు ఉండకుండా మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకుంటుందనిఈ సందర్భంగా ఆయన వెల్లడిం చారు పట్టణంలోని పది మున్సిపల్ వార్డులలో గల మంచినీటి వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో శుద్ధి చేస్తూ మంచినీటి సరఫరాచేసే విషయంలో సిబ్బందినిరక్ష్య వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన హెచ్చరించారు ఒకటవ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ కు కాలనీ ప్రజలు తమసమస్యలపై కమిషనర్ శశిధర్‌కు మొరపెట్టుకున్నారు మున్సిపల్ కమిషనర్ వెంబడి కార్యాల య సిబ్బంది ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా అశోక్ ఉన్నారు.

10న అవధూత మఠంలో గురు పూర్ణిమ వేడుకలు

నారాయణపేట ప్రతినిధి, జులై 1 ప్రభాతవార్త: పట్టణంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో ఈనెల 10వ తేది గురువారం రోజున గురు పూర్ణిమను పురస్కరించుకొని విశేష గురు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మఠంలో గురు పూర్ణిమ వేడుకలకు సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు. 9వ తేది ఉదయం 6 గం.ల నుండి గురు చరిత్ర పారాయణం 10వ తేది ఉదయం రుద్రాభిషేకం, బిళ్వార్చన, గురుపాదుక పూజ, మృత్యుంజయ గురు గాయత్రి మహాయజ్ఞం మధ్యాహ్నం 12 గం.లకు పల్లకి సేవా అనంతరం మహా మంగళ హారతి అన్నప్రసాద వితరణ భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. గురు చరిత్ర పారాయణంలో పాల్గొనే భక్తులు 7013687745 నెంబర్ ని సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలి

దామరగిద్ద, జూలై 1 ప్రభాతవార్త : రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతులందరూ రైతు వేదికలో ఏవోకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జోషి మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. ఇప్పటికే కొంతమందికి రైతులకు వచ్చిన ఇంకా చాలామందికి పూర్తిగా రుణమాఫీ జరగలేదు. రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని అన్నారు. 2లక్షలకు పైగా ఉన్న వాళ్లకు కూడా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి మిగిలినవి రైతులను కట్టమని చెప్తే వారు కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, మాణిక్యప్ప గౌడ్, బోయిని రాములు, వీరన్న, హనుమంతు తదితర రైతులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

మక్తల్ టౌన్, జూలై1 ప్రభాతవార్త:లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. పాలమూరు కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో డిస్ట్రిక్ట్ విజన్ చైర్మన్ అనుకొండ శ్రీనివాసులు సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 30 మంది గాను మహబూబ్నగర్ నందు రామ్ రెడ్డి కంటి హాస్పిటల్‌కు ఆపరేషన్ చేయించేందుకు తరలించామని అన్నారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి కె.అంజన్ ప్రసాద్, ఎలక్ట్ ప్రెసిడెంట్ సత్య ఆంజనేయులు, ఎలక్ట్ కోశాధికారి స్వాగత్ సత్యం, సభ్యులు మామిళ్ల పృథ్వీరాజ్, వైద్య సిబ్బంది ప్రమోద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

నారాయణపేట ప్రతినిధి, జూలై 1 ప్రభాతవార్త : విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.మంగళవారం నారాయణ పేటలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో విఐపి సంస్థ నాగేంద్ర స్వామి, మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 మంది మండల టాపర్స్‌కు నగదు బహుమతి దుస్తులు అందజేసి ఐదు సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఓ గోవిందరాజ్, ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ పథకాలపై ఎస్‌బిఐ అవగాహన కార్యక్రమం

ఉట్కూర్, జూన్ 1 ప్రభాతవార్త : తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గ్రామ ప్రజల సమక్షంలో కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి భీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన మొదలగు పథకాల సభ్యత్వ నమోదుకై మూడు నెలల జన్‌సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసిల్దార్ చింత రవి, ఎంపీడిఓ ధనుంజయ గౌడ్, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్. విజయ్ కుమార్, సిఫ్ఐ టీం ఉట్కూర్ గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ జన్‌సురక్ష కార్యక్రమం మూడు నెలల పాటు జిల్లాలోని అన్ని బ్యాంక్ బ్రాంచీల్లో అందుబాటులో ఉంటుందని మండలాల్లోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిఎం జేడియూ జీరో బ్యాలెన్స్ ఖాతాలు తెరవడం బిఎం ఎస్బిఐ యాప్ ద్వారా నమోదు చేయడం కేవైసి అవసరమైన ఖాతాదారులకు తిరిగి కేవైసి చేయడము డిజిటల్/సైబర్ మోసాలపై, వివిధ కారణాల వల్ల చాలా కాలంగా క్లెయిమ్ చెయ్యని పొదుపు, ఫిక్సెడ్ ఖాతాలపై అవగాహన కల్పించడం ఖాతా తెరుచుకొని జన్ సురక్ష ఇన్సూరెన్స్ పథకాలలో నమోదు చేసుకోవడం వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.

ఎప్‌సెట్ కౌన్సిలింగ్ ధృవపత్రాల పరిశీలన ప్రారంభం

బిజినేపల్లి, జూలై 1 ప్రభాతవార్త: ఎప్ సెట్ 2025 కౌన్సిలింగ్ ప్రవేశాలకు ధృవపత్రాల పరిశీలన మంగళవారం ప్రారంభమైట్లు పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఎ) ప్రిన్సిపల్ కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డా. పి.రాములు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై,ఎప్‌సెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ 4వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. సర్టిఫికేట్స్ వెరిఫికేషన్‌లో లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, ఫైనల్ వెరిఫికేషన్ ఆఫీసర్ శివ దొడ్ల, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆఫీసర్లు డా. నాగరాజు, డా. నాగలింగం, రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మనోజ్ కుమార్, ఫ్లో కంట్రోల్ ఆఫీసర్ యాదగిరి, సపోర్టింగ్ స్టాఫ్ బాలస్వామి, నగేష్, కురుమయ్య, అక్బర్ తదితరులు ఉన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

వనపర్తి, జులై 1 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన కార్యాచరణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించుకున్నారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ జిల్లా అధ్యక్షులుగా పి.భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.వినోద్ సాగర్, ఉపాధ్యక్షులుగా భాస్కర్, పవన్ కళ్యాణ్, వెంకటేష్, కోశాధికారిగా నరసింహ, రామకృష్ణ, సహాయ కార్యదర్శిలుగా వి.రవి సాగర్ , మహేష్, ప్రతాప్, కమిటీ మెంబర్లుగా గోవిందు, లక్ష్మి, సంతోష్, నాగరాజు, సత్యమ్మ, సరోజ, తదితరులు నూతన కమిటీగా ఎన్నిక కావడం జరిగింది. నూతన కమిటీకి పలు సంఘాల ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

డాక్టర్‌ల సేవలు మరువలేనివి

ఇటిక్యాల, జులై 1 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్య చికిత్స కోసం వచ్చే రోగులకు డాక్టర్లు చేసే సేవా ఎంతో విలువైనదని సొంత కుటుంబ సభ్యులు చెయ్యలేని సేవ డాక్టర్‌లు చేస్తున్నారని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ ఇటిక్యాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధికను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి శాలువతొ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తూ రోగులకు మానసిక ధైర్యం నింపుతూ డాక్టర్లు రోగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని వారి సేవలు మరిచిపోలేనివని అలాగే రోగులు వారి తరుపున హాస్పిటల్ కు వచ్చే బంధువులు డాక్టర్స్‌కి సహకరించి డాక్టర్స్ నుండి మెరుగైన వైద్యం చేయించుకోవాలని డాక్టర్స్ పట్ల దురుసుగా ప్రవర్తించడం చేయరాదని మనకు సేవ చేసే డాక్టర్స్‌ను ప్రేమతో అభిమానించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలి

ఇటిక్యాల, జులై 1 ప్రభాతవార్త : సిపిఐ పార్టీ వందేళ్లపాటు పేదల కోసమే పోరాటం చేసిందని కమ్యూనిస్టులు లేని ప్రాంతాల్లో ఉన్నోళ్లదే రాజ్యమని ఈనెల 23. 24 వ తేదిలలో జరిగే జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఈ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఐ జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని జింకల పల్లి స్టేజిలో కార్యకర్త నివాసంలో మండల కార్యదర్శి ఆశన్న ఆధ్వర్యంలో మండల మహాసభ సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు. జిల్లా నాయకులు రంగన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల సిపిఐ నూతన కమిటీని ఎన్నుకోగా మండల కార్యదర్శిగా ఆశన్న. కార్యవర్గ సభ్యులుగా లోకేష్. వెంకటేష్. బొజ్జయ్యలను ఎన్నుకున్నారు. అలాగే ఎర్రవల్లి మండల సిపిఐ నూతన కమిటీని ఎన్నుకోగా మండల కార్యదర్శిగా బి. శివకుమార్, సహాయ కార్యదర్శులుగా జయరాం, కురుమన్న, పరషరాం, మరో 7 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జులై 23, 24 తేదీలలో జరిగే జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని రంగన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు

రోగులలో మానసిక వికాసాన్ని పెంపొందించాలి

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జులై1 ప్రభాతవార్త: వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జులై 1 మంగళవారం నాడు జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని నర్సింగాయపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఎంసిహెచ్‌లో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. మున్ముందు రోజుల్లో కూడా క్లబ్ తరపున ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వైద్య విద్యార్థులను సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలని అన్నారు.రోగులకు చికిత్స చేయడంతో పాటు అసలు రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్యం బాగుండేలా రెండు మూడు వైద్య సలహాలు కూడా ఇవ్వా లని చెప్పారు. ఇలా చొరవ తీసుకొని పనిచేసినప్పుడే మంచి సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. సేవలో ముందుంటే పేరు ప్రతిష్టలు వాటి అంతటవే వస్తాయని చెప్పారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో ఉన్నవారు ఎక్కడ ఉన్న ఆ స్థానిక భాషను నేర్చుకోవడం చాలా ముఖ్యమని, భాష నేర్చుకోవడం ద్వారా రోగులతో సులువుగా మాట్లాడగలరని వారి బాధలను అర్థం చేసుకోగలరని చెప్పారు.జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సమక్షంలో వైద్య విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం కలెక్టర్ నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసిపరిశీలించారు. ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, జిజిహెచ్ సూపరింటెండెంట్ రంగారావు, ఇతర వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు కలెక్టర్ వెంట ఉన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్,డాక్టర్ల బృందం

ఇందిరమ్మ ఇళ్లపై అలసత్వం వద్దు

■ అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

చిన్నచింతకుంట,జూలై1 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో అలసత్వం వద్దని అడిషనల్ కలెక్టర్ చివేంద్ర ప్రతాప్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు మార్క్ అవుట్‌లపై ఆయన రివ్యూ చేశారు.అధికారులు క్షేత్రస్థాయిలో మార్క్ అవుట్‌లు పూర్తి చేయకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ధమగ్నాపూర్ ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు. కాగా మండలంలోని ఎదులాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి విద్యార్థులకు రాయడం చదవడం నేర్పించాలి ఆధునిక పద్ధతిలో విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు ఎలాంటి పౌష్టిక ఆహారం అందిస్తున్నారని అంగన్ వాడి టీచర్ జ్యోతి చంద్రను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందించాలి. చిన్నారులకు విద్యపై ఆసక్తి పెంచేలా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. మండల కేంద్రంలోని సంత బజార్‌లోని బాలికల ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 80 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు ఉండడంపై ఆయన విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి నియమించే విధంగా కృషి చేస్తానన్నారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ రవి, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఏపీవో అనిల్ కుమార్, గ్రామపంచాయతీ సెక్రటరీలు ఉన్నారు.

అధికారులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్

సీఎంఆర్ ధాన్యం ప్రక్రియ వేగవంతం చేయాలి

■ అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు

వనపర్తి రూరల్, జులై1 ప్రభాతవార్త: సీఎంఆర్ ధాన్యం అప్పగింత ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం వనపర్తి మండలం కిష్టగిరి గ్రామంలోని లక్ష్మి నరసింహ ఇండస్ట్రీస్, కొత్తకోట మండలం మమ్మలపల్లిలోని రైతు ఆగ్రో ఇండస్ట్రీస్, కొత్తకోట మండలం శంకరెడ్డిపల్లి గ్రామంలోని కొత్తం ఇండస్ట్రీస్‌లను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ సి.ఎస్. జగన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ బాలు నాయక్‌తో కలిసి మిల్లులను తనిఖీలు చేశారు.సీఎంఆర్ డెలివరీల ప్రస్తుత స్థితిని పరిశీలించారు. డెలివరీల ప్రక్రియను వేగవంతం చేసేందుకు మిల్లు యజమానులతో మాట్లాడి, డెలివరీలను మరింత వేగవంతంచేయాలని తెలిపారు.ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, డెలివరీలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. నిర్దేశిత సమయం కంటే ముందే సీఎంఆర్ డెలివరీలను పూర్తి చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు, మిల్లు యజమానులకు సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, పౌర సరఫరాల శాఖకు అందజేయడం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

మద్దూర్, జూలై 1 ప్రభాతవార్త: మద్దూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్,డ్రగ్స్, గంజాయి,ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ విని యోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్‌షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి. అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీటీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది.అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు.ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులుబాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం

కాంగ్రెస్ పార్టీతోనే పేదింటి కళ సాకారం

వెల్దండ, జూలై 1 ప్రభాతవార్త: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నిరుపేదల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదింటి కళ సాకారమవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అన్నారు. వెల్దండ మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మంగళవారం లబ్దిదారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో కాలయాపన చేసి ఆ పథకాన్ని అటకెక్కించిన ఘనత కెసిఆర్‌కే దక్కిందని అందుకే ప్రజలు గులాబీ పార్టీని గుణపాఠం చెప్పారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజల వైపు నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ పుట్టినప్పటి నుండి పేదోడి ఇంటి కళకు శ్రీకారం చుట్టి ప్రగతికి పసిడి తోరణం కట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని రంగాలలో ప్రజా అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నిరుపేదల కలలు నెరవేరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య,పార్టీ నాయకులు మల్లయ్య, కొండల్‌యాదవ్, జగన్, గోపాల్‌నాయక్, మల్లేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

రేణివట్ల గ్రామ అభివృద్ధిని అడ్డుకోవద్దు

మద్దూర్, జూలై1 ప్రభాతవార్త: మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేణివట్ల అభివృద్ధికి కొంతమంది అడ్డుకుంటున్నారని మంగళవారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి చేస్తుంటే దానిని ఓర్వలేక కొంతమంది నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డంకులు తీసుకురావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అలాంటివి మానుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడి సహకరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. గ్రామంలో రోడ్డు వెడల్పు సంబంధించి ఎంతోమంది స్వచ్ఛందంగా వారి ఇండ్లని వారే రోడ్డుకు తొలగించుకున్నారు. దాదాపుగా 40 మంది ముందుకు వచ్చి ఊరు అభివృద్ధి కోసం మేము ఎంతవరకైనా సహకరిస్తామని వారు తెలియజేశారు. ఒకరిద్దరికి ఇష్టం లేకపోవడంతో వారిని ముందుకు తీసుకువచ్చి రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అన్నారు. ముఖ్యంగా మద్దూర్ మున్సిపాలిటీకి ఒక కోటి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి చేసుకోవాలని ప్రతి ఒక్కరినిపేరుపేరునా అడుగుతున్నామని ఈ సందర్భంగా వాంన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి కోసం ఇండ్లు స్వచ్ఛందంగా తీసేసిన దృశ్యం

మన్యం వెంకట్ రెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటు

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

వెంకట్‌రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జూలై1, ప్రభాతవార్త: మిడ్జిల్ మండల కేంద్రం మాజీ సర్పంచ్ రాధిక గారి భర్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్యం వెంకట్ రెడ్డి గారు నిన్న అకాల మరణం చెందారు.మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి గారు పార్థివ దేహానికి పూలమాల వేసినివాళులర్పించారు.వెంకట్‌రెడ్డి అంతిమసంస్కారాల్లో పాల్గొని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలన్నారు.

సుల్తానపురం నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మానవపాడు, జులై1 ప్రభాతవార్త: అలంపూర్ మండలం సుల్తానపురం గ్రామానికి చెందిన కర్నె సరిత మంగళవారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, హస్కాని వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

కందులు పంపిణీ చేసిన ఏవో

ఉట్కూరు, జులై 1 ప్రభాతవార్త : ఉట్కూరు మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల

ప్రకృతి విపత్తులు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

నిర్వహించి, సమర్థవం తమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నీటి పారుదల,విద్య, వైద్య, రోడ్లు భవనాలు, పశుసంవర్ధకం, మత్స్యశాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులపై అవగాహన కల్పించారు.వచ్చే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతాలలో ఉన్న గ్రామాలకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిథిలావస్థ లో ఉన్న గృహాలను, పాఠశాలలను ముందస్తుగానే గుర్తించాలని సూచించారు.అవసరమైతే వారిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. చెరువులు, కుంటల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు వారి పరిధిలోని రోడ్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మరమత్తు పనులను చేపట్టాలని సూచించారు. నది పరివాహక ప్రాంతాలలో గర్భిణీ స్త్రీల కోసం అత్యవసర సేవల కోసం వాహనాలను ఏర్పాటు చేసి తరలించే విధంగా చూడాలని, అదేవిధంగా గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహిస్తూ అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ఆశాలు,ఏఎన్‌ఎంలు చురుకుగా సేవలందించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపడుతూ రోడ్లపై మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడటం, నీటిలో మునిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడే తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, విపత్తు నిర్వహణ చట్టం2005 ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో భూగోళికంగా ఎక్కడ ఎలాంటి పరిశ్రమలు లేవని, మారుతున్న వాతావరణానికి అనుకూలంగా వర్షాల వల్ల విపత్తులు సంభవించే అవకాశం ఉందఅన్నారు. భారీ వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న గృహాలు కూలిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఇలాంటి సమయంలో తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంటుందని, ఇందుకుగాను జిల్లా మండల స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఫైర్, ఎలక్ట్రిసిటీ అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల వల్ల నేటి ప్రవాహం పెరిగినప్పుడు ప్రమాదాల నివారణకు మత్స్యకారులు (గజ ఈతగాళ్ళు) అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉత్తమ నైపుణ్యాలు కలిగిన యువ పోలీసు అధికారుల బృందాన్ని నియమించి పోలీసు శాఖ అన్ని విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, ఆర్డీఓ అలివేలు, సంబంధిత శాఖల అధికారులు,తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్ గ్రామాన్ని ఎడారిగా మార్చకండి

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రభుత్వం పని చేస్తుందా అని అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ప్రభుత్వ అవసరాలకు ఇసుకను టిఎస్‌ఎండిసి, ఆన్‌లైన్‌లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఇసుక రీచుల నుండి తరలించాలని అధికారులకు సూచించారు.ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ అధికారులు గ్రామ వినాశనానికి పూనుకుంటే ఎంతటి త్యాగానికైనా వెనకాడమని గ్రామస్తులు, అధికారులు తెగేసి చెప్పారు. గ్రామ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఇసుక తరలింపును ఉపసంహరించుకోవాలని అధికారులను గ్రామస్తులు వేడుకున్నారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా అధికారులు ఇసుకను తరలిస్తే జరగబోయే పరిణామాలకు అధికారులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వాగులో చెక్ డ్యామ్‌లు నిర్మించి, భూగర్భ జలాలు పెంచి రైతులకు అధికారులు బాసటగా ఉంటారనుకుంటే వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఆర్డీవో గ్రామస్తులతో మాట్లాడిన తీరు వ్యంగంగా ఉందని, తన తీరు మార్చుకోవాలని గ్రామస్తులు విమర్శించారు.

బీజేపీ జాతీయ కమిటీలో ఇద్దరికి చాన్స్

మొదటి పేజీ తరువాయి భాగం..

రాష్ట్రంలో ఉన్న అనుకూల పరిస్థితులను మనమంతా సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణాలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కొత్త పాత అనే తేడాలు లేకుండా నూతన అధ్యక్షులు పనిచేయాలని కోరారు. రాంచందర్ రావు మంచి అనుభవజ్ఞులని చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఆయన అర్హుడన్నారు. కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుల వరకు ఎదిగారని, క్రమశిక్షణకు మారుపేరు నూతన అధ్యక్షులు రాంచందర్ రావు అన్ని వర్గాలను కలుపుకు పోతు పార్టీ ని మరింత పటిష్టం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

1991 నుంచి పార్టీకి పద్మజారెడ్డి సేవలు: బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా జి పద్మజారెడ్డి నియామకమయ్యారు.1991నుంచి ఆమె భారతీయ జనతా పార్టీకి సేవలందిస్తున్నారు. 1993- 95 వరకు జిల్లా ఉపాధ్యక్షురాలిగా, 1995-97వరకు మహిళా మోర్చా రాష్ట్ర సెక్రెటరీగా జిల్లా ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. 1994లో కొల్లాపూర్ నియోజకవర్గం నుంచిఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు.1997-2000 వరకు మహబూబ్‌నగర్ జనరల్ సెక్రెటరీగా,2000-03 వరకు మహిళా మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా, 2003-2011 వరకు మహిళా మోర్చారాష్ట్ర ఉపాధ్య క్షురాలిగా పనిచేశారు. 2009లో మహబూబ్‌నగర్ నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేశారు. 2016-19వరకు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా, తిరిగి 2018లో మహబూబ్‌నగర్ నుంచి శాసనసభకు పోటీచేశారు.1957లో జన్మించిన ఆమెమూడు దశాబ్దాలకు పైగా పార్టీకి సేవలందిస్తూ వచ్చారు. ఈ సందర్భంగా పద్మజారెడ్డి మాట్లాడుతూ పార్టీలో క్రమ శిక్షణతో పని చేస్తే ప్రతి ఇక్కరికీ గుర్తింను వస్తుందన్నారు. తనకు గతంలో వివిధ పార్టీల నుంచి ఎన్నో రకాల ఆఫర్లు ఇచ్చినాపట్టించుకోలేదని,తాను బీజేపీలో ఉంటానని,ఎప్పటికీ బీజేపీలోనే మోడీ నాయకత్వంలోనే కొనసాగుతామని చెప్పారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో అధికారంలో చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్.రామచంద్ర రావు ఎంపిక పట్ల హర్షం

◆కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్

నారాయణపేట ప్రతినిధి, జులై1 ప్రభాతవార్త: ఒక ప్రొఫెసర్ పుత్రునిగా జన్మించి చిన్నప్పటినుండి స్వయంసేవగా విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకునిగా ఆనాటి రాడికల్ రాక్షసుల పాశవిక దాడులను ఎదుర్కొని కూడా ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీ జెండాను ఎగురవేయడంలో కీలకపాత్ర వేయించిన ఎన్.రామచంద్రరావు నేడు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లా కాలేజీ అధ్యక్షులుగా యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షునిగా బిజెపి హైదరాబాద్ అధ్యక్షునిగా స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్‌గా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్‌గా ఎన్నో అత్యున్నత పదవులను ఎదుర్కొని వాడిగా ప్రముఖ హైకోర్టు న్యాయవాదిగా ఎదిగిన వారికి నేడు కేంద్ర అధిష్టాన వర్గం ఆయనపై ఉంచిన నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా తన పదవీ కాలాన్ని పరిపూర్ణంగా పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. మరోమారు నూతన సారథికి అభినందనలు తెలిపారు.

నేడు భూత్పూర్‌లో ఎమ్మెల్యే జీఎంఆర్ పర్యటన

భూత్పూర్,జూలై 1,ప్రభాతవార్త: దేవరకద్ర ఎమ్మెల్యే గవినేళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) బుధవారం భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఎమ్మెల్యే జీఎంఆర్ ఉదయం పదిన్నర గంటలకు స్థానిక కేవీన్ ఫంక్షన్‌లో జరిగే స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌లోను, పదకొండున్నర గంటలకు మద్దిగట్ల గేటు నుంచి గ్రామం వరకు కొత్తగా నిర్మించే బీటీ రొడ్డు నిర్మాణానికి జరిగే శంకుస్థాపన,మధ్యాహ్నం 12గంటలకు మద్దిగట్ల గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి,శాకంబరిదేవీలకు జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని మండల కాంగ్రెస్ అద్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌లు ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పరామర్శ

జడ్చర్ల, జూలై1, ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సి లక్ష్మారెడ్డి పరామర్శించారు. మండల పరిధిలో బూరుగుపల్లిలోని ఇటీవల కావలి శివప్రసాద్,బొల్లే ప్రవీణ్ మరణించారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. అదేవిధంగా కోడ్గల్ గ్రామంలో ఎనుముల నర్సింహారెడ్డి,చిన్నోళ్ల యాదయ్యలు లక్ష్మారెడ్డి వారి పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.మనోధైర్యం చెప్పారు.పార్టీ పరంగాఅండగా ఉంటామన్నారు. ఆయన వెంట జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు ప్రణీల్‌చందర్, పిట్టల మురళి, నాగిరెడ్డి, శ్రీకాంత్, ఇమ్ము తదితరులు ఉన్నారు.

ఇరిగేషన్ అధికారులపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కి ఫిర్యాదు

నారాయణపేట ప్రతినిధి, జులై 1 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా ధన్వాడమండలలోని పెద్ద చెరువు నుండి అక్రమ ఒండ్రు మట్టి తరలింపు, అక్రమాలపై నారాయణ పేట జిల్లా నీటి పారుదల శాఖ (ఇరిగేషన్) అధికారులపై సమగ్ర విచారణ చేపట్టాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కి ఫిర్యాదు చేసారు. జిల్లాలో నీటి పారుదల శాఖలో జరుగుతున్న అవినీతి,అక్రమ అనుమతులు, ప్రభుత్వ సంపదను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ, ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ప్రభుత్వ అధికారులుగా ఉంటూ ఉద్దేశ్య పూర్వకంగానే ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారని, తక్షణమే జిల్లా ఇరిగేషన్, అధికారుల అనుమతులు, లావాదేవీలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

బిజినేపల్లి, జూలై 1 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఆశ వర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ కోరారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో డా. శివకుమార్‌కు సమ్మె నోటీసు అందించారు. చెన్నమ్మ మాట్లాడుతూ దేశంలో గర్భిణీ స్త్రీల బాలింత మరణాలు పోలియో తదితర ఆరోగ్య సేవల పరిష్కార కోసం 2005లో ఏర్పడిన ఆశాల వ్యవస్థ నాటి నుంచి నేటి వరకు దేశంలో గ్రామీణ ప్రాంతాలలో ఎంతో మందికి సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడంలో ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని అన్నారు. మరొకవైపు కేంద్ర ప్రభుత్వం ఆశాల వ్యవస్థ గొప్పదని ప్రధానమంత్రి గొప్పలు చెప్పడం కాదని సమస్య, లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో కరోనా తీవ్ర రూపం దాల్చిన తరుణంలో ఆశ వర్కర్లు ముందుండి పేద ప్రజల ప్రాణాలు కాపాడి జూబీవీ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లను గ్లోబల్ హెల్త్ వర్కర్లుగా బిరుదు ఇవ్వడం కాదని వారికున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే ఆశ

వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

వర్కర్లకు 18 వేల ఫిక్స్డ్ వేతనం ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 మాసాలవుతున్న ఆశ వర్కర్ల సమస్యలు ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఎన్నోసార్లు ధర్నాలు కమిషనర్ రేట్లు ముట్టడించిన ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తూ జైలల్లో నిర్బంధిస్తున్నారని సమస్యలు పరిష్కరించమని ఆందోళన చేస్తే అక్రమ అరెస్టు చేస్తున్నారని వారు అన్నారు. దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముంతాజ్, వరలక్ష్మి, సుగుణ, పార్వతి, సుమతి, వెంకటమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు జూనియర్ కాలేజీని తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

పెబ్బేరు, జులై 1 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. మొదటి సంవత్సరం విద్యార్థులు తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పలు సూచనలు చేయడం జరిగింది. ప్రతి స్టూడెంట్ సమయపాలన పాటించాలని, క్లాస్‌రూమ్‌లో జరిగే అన్ని సబ్జెక్టులను రోజువారీగా ఇంటిదగ్గర చదువుకొని ప్రాక్టీస్ చేయాలని, ఒత్తిడి లేని భయం లేని చదువును ప్రతి విద్యార్థి కొనసాగించాలని, క్లాసులో అందరు సబ్జెక్టు లెక్చర్స్ ఉన్నారు. మీకు ఎలాంటి డౌట్స్ ఉన్నా అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలని తెలుపుతూ, ఈ సంవత్సరం ఎంపీసీ, బైపిసి విద్యార్థులకు, జెఈఈ, మెయిన్స్, నీట్, ఎంసెట్ సంబంధించిన ఖాన్ అనే సంస్థ నుండి విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి కోచింగ్ ఇప్పించబడునని తెలియజేయడం జరిగింది.గత సంవత్సరంలో మీ కళాశాలలో చదివిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రశంసాపత్రం అందజేయడం జరిగిందని, ప్రభుత్వం నుండి వచ్చే అవకాశాలను స్కాలర్‌షిప్‌లను, ఉచిత పాఠ్య పుస్తకాలను, మంచి ఆటలు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు సూచించడం జరిగింది. ఈ సంవత్సరం విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడానికి మా వంతుగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. కళాశాల అధ్యాపకులతో మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచడానికి కళాశాల అధ్యాపకులు బాగా కృషి చేసినందుకు అధ్యాపకులు అందరినీ అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలు చేస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

16 వార్డులో అన్ని సమస్యలే..

మంచి నీరు రాదు, సీసీ రోడ్లు లేవు

వాటర్ ట్యాంక్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న ప్రజలు, గుంతలమయమైన రోడ్లు

నారాయణపేట ప్రతినిధి, జూలై 1 ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని 16వార్డులో ప్రత్యామ్నాయ నీటి వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్నారు. ఎక్కడ పైపులు పగిలిన త్రాగునీటికి ఇబ్బంది పడేది మాత్రం ప్రజలే. నారాయణపేట 16వ వార్డులోని మడిసరా బజార్ ఏరియా మాత్రమే అక్కడ బోరు నీళ్లు పడవు చిన్న సందులు ఉండడం వల్ల సరాఫ్ బజార్ ట్రాఫిక్ జామ్ వల్ల ట్యాంకర్లు రావడానికి కూడా ఇష్టపడరు. నీటి సరఫరా ఎక్కడ ఆగిన 16వ వార్డు మడి ఏరియాలో నీటి కష్టాలు తప్పవు, వార్డు సమస్యలపై కౌన్సిలర్ ఐదేళ్లుగా ప్రతి కౌన్సిల్ మీటింగ్లో ప్రత్యామ్నాయ నీటి కోసం ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వివరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గత పదేళ్లుగా ఒక్కటంటే ఒక్క సిసి రోడ్డు కూడా మంజూరు చేయలేదన్నారు. ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చిన ఎలాంటి స్పందన లేకపోవడం నిధులు లేవంటూ దాటవేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి చైర్మన్ అయితే తప్ప అన్ని వర్గాల ప్రజలకు అన్ని వార్డులకు న్యాయం జరగదని బిజెపి చైర్మన్ వల్లే సాధ్యపడుతుందని ప్రజలు కోరుతున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చినుకు పడితే చాలు చిత్తడి, చిత్తడే

వర్షం పడడంతో బురదమయంగా మారిన రోడ్డు

బాలానగర్, జూలై1 ప్రభాతవార్త: బాలానగర్ మండలం తిరుమలగిరి గ్రామపంచాయతీ పరిధిలోని జడ్పీ రోడ్డు నుండి వయా పెద్దబాయి తండా, గౌతంపల్లి తండా వరకు మూడు కిలోమీటర్లు ట్రైబల్ ఫండ్ నుంచి రెండుకోట్ల నలభై లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మంజూరు అయింది. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చొరవతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కానీ కాంట్రాక్టర్ రోడ్డు పనులు ప్రారంభించి, చౌడుమట్టి తెచ్చి రోడ్డుపై వేసి అర్ధాంతరంగా వదిలేశారు. దీంతో చినుకు పడితే రోడ్డు మొత్తం చిత్తడిగా మారిపోతుంది. ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి, కనీసం బాటసారులు నడవడానికి కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది. పెద్దబావి తాండ మరియు గౌతంపల్లి తండాకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ రోడ్డు నిర్మాణ పనులు తొందరగా పూర్తిచేసే విధంగా కాంట్రాక్టర్‌ను పురమాయించాలని తండా వాసులు కోరుతున్నారు.

మాకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

మద్దూర్, జులై1 ప్రభాతవార్త: మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ కాలనీవాసులు మున్సిపాలిటీ కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మా కాలనీకి కనీస మట్టి రోడ్డు కూడా లేదని, వర్షాకాలంలో చినుకు పడితే చిత్తడిగా మారుతుందని అలాగే చిన్న బాబు కూడా ప్రవహిస్తుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవతో కనీసం మట్టి రోడ్డునైన పకడ్బందీ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బుడగ శ్రీనివాసులు, మద్దూరు పట్టణ యువకులు సాయిలు, భరత్, వెంకటేశ్వర్ రెడ్డి, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

కృష్ణ, జులై 1 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా, కృష్ణ మండలం, హిందూపూర్ గ్రామంలో గల ప్రభుత్వ విద్యాశాఖ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని గుడేబల్లూరు కాంగ్రెస్ నాయకుడు సోమ సంతోష్ ఆరోపించారు. విద్యార్థులు ఉదయం 9 గం.లకు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు బోధించే విధానం సరిగ్గా లేదని, విద్యార్థులకు పెట్టే భోజనం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోరని ఆయన ఆరోపించారు. తమ పిల్లలను చూడటానికి వచ్చే వారి తల్లిదండ్రులతోనూ హాస్టల్ యాజమాన్యం అగౌరవపరుస్తూ మాట్లాడే తీరు సరికాదని అన్నారు. ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించేలా మండల విద్యాధికారి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

భూత్పూర్ హైవే కూడలిలో ఇళ్లకు వాలిన విద్యుత్ తీగలు

భూత్పూర్, జులై1 ప్రభాత వార్త: భూత్పూర్ చౌరస్తాలో ఎస్‌బీఐ పక్కన ఆవాస భవనంపై విద్యుత్ తీగలు ఒరిగిపోవడం పలు వురిని కలవరానికి గురిచేస్తున్నాయి .జాతీయ రహదారి-44కు ఉన్న సబ్‌హైవే రొడ్డు పక్కన ముస్తాఫా ఇంటికి ఆనుకుని విద్యుత్ లైన్ ఉంది.నైరుతీ రుతుపవనాలఆరంభదశలో వీస్తు న్న బలమైన గాలులకు విద్యుత్ స్తంభాలు ఒరిగి తీగలు ఇంటికి ఆనుకుని వేలాడుతున్నప్పటికి విద్యుత్‌శాఖ అధికారులు,ఉద్యోగలు,సిబ్బంధి స్పందించడంలేదని ఆంటి యజమాని ముస్తాఫా ఆవేదన వ్యక్తం చేశారు.గాలులు ఎక్కువై మరి తీగలు ఇళ్లకు తగిలే ప్రమాదం పొంచిఉందని,జరుగబోయే ప్రమాదాలను నివారించేందుకు మండల విద్యుత్‌శాఖ ఏఈ,లైన్‌మెన్లు, హెల్పర్లు స్పందించి తక్షణం వేలాడుతున్న తీగల్ని సరి చేయాలని,ప్రమాదభరితంగా మారినఈ తీగల్ని వెంటనే తొలగించాలనితీగలువ్యాప్తించిన ఆయాఇళ్ల యజమానులు కోరుతున్నారు.

చిన్నపాటి వర్షానికి జలమయమైన బస్టాండ్ పరిసర ప్రాంతం

జలమయమైన బస్టాండ్ పరిసర ప్రాంతం

మక్తల్ టౌన్, జులై1 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో ప్రాయాణ ప్రాంగణ పరిసర ప్రాంతాలలో వెనుక భాగంలో చిన్నపాటి వర్షానికి పూర్తిగా జలమయం అవుతున్నాయి. వెనక భాగంలో ఉన్న ప్రయాణికులు వెళ్లే దారిలో పూర్తిగా నీటితో నిండిపోతుంది. చిన్నపాటి వర్షం కురవడంతో ప్రయాణికులు అనేక ఇక్కట్లు పడుతున్నారు. ఈ దారిలో ఆటోలకు ఏర్పాటుచేసిన ప్రత్యేక స్థలం ముందు ప్రయాణికులు ఆటోలపై ప్రయాణించాలంటే వెనుక భాగం నుంచి వెళ్లాలి.అక్కడి నుండి ప్రయాణికులు ఆటోల ద్వారా పోవాలన్నా నీటిలో నడవక తప్పడం లేదు.పట్టణంలోని ఎల్లమ్మ కుంటకు వెళ్లే దారిలో కూడా ఇలాగే నీటితో రోడ్లన్నీ నిండిపోతున్నాయి. ప్రయాణికులు విద్యార్థులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపించాలని పట్టణవాసులు ప్రయాణికులు కోరుతున్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలి : కమిషనర్ శ్రీకాంత్

మద్దూర్, జూలై 1 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఇంటి యజమానులకు మంగళవారం నోటీసులు జారీ చేశారు. వర్షాకాలం కాబట్టి ముందస్తుగా తెలియజేయడం జరిగిందని కమీషనర్ ఒక ప్రకటన తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బంది వారి గోడలకు రాతపూర్వకంగా తెలియజేశారు.

ఏవో శంకర్‌కు ఆత్మీయ సన్మానం

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 1, ప్రభాతవార్తః జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పరిపాలన అధికారి శంకర్‌కు మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో పదవీ విరమణ ఆత్మీయ సన్మానం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రిటైర్డ్ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అధ్యక్షులు వి రవీందర్ రెడ్డి, కార్యదర్శి గౌతం కుమార్‌టి.జి. ఓ,టి.ఎన్.జి.ఓ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ పరిపాలన అధికారిగా శంక